# దేవదాసుని జీవిత మజిలీలు

అమల



యమునకి కోపం వచ్చింది. కొంచం కాదు. చాలా వచ్చింది. అలా చాలాసార్లు వస్తుంటుంది. వచ్చినప్పుడల్లా మూతి ముడుచు కూర్చుని ఎవ్వరితో మాట్లాడకుండా సీరియస్‌గా కథ రాసేస్తుంది. రాస్తూ, రాస్తూ ఊహాలోకంలోకి వెళ్లిపోయి కోపంమాట మరచిపోతుంది. ఆ తరువాత దాని అడ్రస్ కూడా గుర్తుండదామెకి.

అయితే ఈ సారి యమునకి కోపం చాలా విచిత్ర పరిస్థితులో వచ్చింది కథ రాయడం మీదకి మనసు పోవడం లేదు. అసలా ఆలోచనే లేదు బుర్రలో. ఉన్న ఆలోచనల్లా మధ్యాహ్నం వచ్చిన ఉత్తరం మీదే. ఆ ఉత్తరంలో వాక్యాలు తలచుకొన్తుంటే నీటి మట్టంలాగ కోపం ఒక్కొక్కడుగూ పెరుగుతుందే తప్ప రవ్వంత కూడా తగ్గడం లేదు.

'ఎంత లవనా స్వాతంత్ర్యం వుంటే మటుకు అంతలా బరితెగించి, విమర్శించే

అధికారం అతని కెవరిచ్చారు. అయినా తన కథలో విమర్శించాల్సిన అంశం ఏ కోశానా లేదని ఎంతో అద్భుతంగా వుందని ఇంకా ఇలాంటి కథలే నా కలంనుంచి వెలువడాలని ఆశిస్తున్నామని పత్రికా ముఖంగా కొందరు పాఠకులు రాస్తే మొదటి కదే ఇంతా బాగా రాశావు. ఇంకెంత మంచి కథలు రాస్తావో! అని బంధువులు, స్నేహితులు మెచ్చుకుంటే తనెంత పొంగి పోయింది. భవిష్యత్తులో తనో పెద్ద రచయిత్రి అయిపోయినట్లు, ఎన్నెన్నో సన్మానాలు అందుకుంటున్నట్లు ఎన్ని బంగారు కలలు కనేసింది. హా! ఈ జన్మకీ అనుభూతి చాలు. పెళ్లీ, పెటాకులు అఖర్లేదనుకునేగా ఆనాడు ఆ సంబంధం అన్ని విధాలా నచ్చింది, వరుడు స్వయంగా మెచ్చింది, వద్దని తిరస్కరించింది. అలాంటిది ఇవ్వాళ నేనున్నానంటూ ఈ మహానుభావుడు బయల్దేరి, నువ్వు రచయిత్రిగా వుండతగవు. నీ రచనలో సహజత్వం లేదు. కథా విధానంలో పట్టు లేదు. చెత్త కథలు రాసి సాహిత్యపు విలువలు పోగొట్టే కంటే చేతులు ముడుచు కూర్చుని రామ నామ స్మరణ చేస్తే మోక్షమైనా... వగైరాలు రాసి పారేస్తాడు? ఈ పెద్దమనిషి. ఎంత సాహసం? ఒక అపరిచిత యువతికి రాసే విధానం (డైరెక్ట్‌గా) ఇదేనా.

'ఛీ! పాడు జన్మ. ఇంత బ్రతుకూ బ్రతికి రాయక రాయక రాసిన ఒక్కగా నొక్క కథవల్ల, తన వాళ్ల విమర్శలకి కూడా గురికాకుండా, అల్లారు ముద్దుగా పెరిగిన తను ముక్కూ, మొహం తెలియని వ్యక్తి చేత ఘోరంగా అవమానించబడింది. విమర్శించబడింది. ఇంతకంటే వేరే నరకం ఎక్కడా వుండదు. తిని కూర్చోలేక 'వినాశ కాలే విపరీత బుద్ధి' అని పాడు పనిచేసింది. ఇకమీద వాటి జోలికే పోకూడదు. పోతే పోయింది వెధవ కథలు పరువు తీసి నడి వీధిలో పారేసేట్లున్నాయి. రాస్తే రాసేడు అని మరిచిపోదామంటే అదీ సాధ్యం కావడం లేదే ఖర్మ! రేపు ఇంకో కథ ప్రచురిస్తే దానికి ప్రతికా ముఖంగా ఇంకా ఘోరంగా విమర్శించడని గ్యారంటీ ఏమిటి! నలుగురిలో సిగ్గుచేటు. చక్కగా బి.య్యే కంప్లీట్ చేసి ఏ ఉద్యోగమో చూచుకుంటే దర్జాగా వెళ్లిపోతాయి రోజులు' అని గట్టిగా నిర్ణయం చేసుకుంది యమున.

కోపం కాస్తా ఒక్కొక్క మెట్టు దిగి చక్కా పోయింది. రావలసిన చిత్తూ, చెత్తా తీసి డెస్క్‌లో పడేసి క్లాస్‌బుక్ పట్టు కూర్చుంది యమున, రెండు నెలల్లో రానున్న లాస్టియర్ పరీక్షలని గుర్తు చేసుకుంటూ.

వారం రోజులు గడిచాయి. ఇంట్లో వాళ్లందరికి ఆశ్చర్యం వేసింది యమున కథల జోలికి పోకపోవడం చూసి. ఏమని అడుగుతే దూర్వాసుడ్ని మించి పోతుందని అనుభవం వల్ల తెలిసిన వాళ్లంతా నోర్లు నొక్కుకున్నారు.

రెండునెల్లు తిరిగి పోయాయి. పరీక్షలు పూర్తయినాయి. శలవుల్లో యమున కాలేజీ స్టూడెంట్స్ జాలీగా మహాబలిపురం పిక్‌నిక్ పెట్టుకున్నారు. ఆడవాళ్లే పదిమందయితే మగవాళ్లే పదిహేనుమంది. అందులో కొందరికి కార్లు వుండటం వల్ల టాక్సీ యోగం పట్టలేదు.

ఎవరికి వారే టిఫిన్స్, ఫ్లాస్క్‌లో కాఫీలు, ట్రాన్‌సిస్టర్లు, కెమెరాలు పట్టుకుని నాలుగు కార్లల్లో పాలో మంటూ బయలుదేరారు.

దారి పొడుగునా జోక్స్ విసురుకోవడాలు, ఒక కారు కంటే ఒక కారు ముందు వెళ్లిపోవడం, మధ్యలో మంచి సీనరీ వున్నదంటూ కారాపి కెమేరాలకి పని కల్పించడంతో పక్షితీర్థం చేరుకునే సరికి ఒంటిగంట దాటి పోయింది. పక్షు లెళ్లి పోతాయి. అక్కడ నువ్వూ, నేనూ ముఖ ముఖాలు చూసుకోవడం తప్పించి మరేం వుండదని కొందరు చెప్పడం వల్ల, కడుపుల్లో ఆత్మారాముడు ఆవురు, ఆవురు మంటుంటే అందరూ సరేనంటే సరేననుకుని తిన్నగా మహాబలిపురం చేరుకుని టూరిస్ట్ బంగళాలో మకాం వేసారు.

హోటల్‌కి ఆర్డర్ యిచ్చి సుష్టుగా భోజనం చేసాక కాస్త సేపు విశ్రమించి లేచి టాయిలెట్ కావడం మొదలెట్టారు.

యమున లేతాకు పచ్చ నైలక్స్ చీర, అదే రంగు బ్లౌజ్ వేసుకుని, పచ్చ బొట్టు పెట్టుకొని, అదే రంగు పోళ్ల నెక్లస్‌తో వాల్జడనిండా పూలు పెట్టుకుని వన కన్యలా తయారయి కెమేరా భుజానికి తగిలించుకుని రెడీగా బంగళా యువతలకి వచ్చి నిల్చుంది.

మగవాళ్లంతా దాదాపు ఒకరిద్దరు తప్ప మిగిలిన వాళ్లంతా సముద్ర స్నానాలకి రెండు కార్లనిండా సర్దుకున్నారు.

యమున డియరెస్ట్ ఫ్రెండ్స్ గీత, లలితా, విజయా, వాళ్లంతా మూడవ కారులో సర్దుకుని బయట నిలబడిన యమునని వాళ్లతో వెళ్లి ఒక ఆట ఆడిద్దాం, రమ్మని గొడవ చేస్తున్నారు.

'మీరెళ్లి పోండి. మిగిలిన వాళ్లతో కలిసి నేను మరో కారులో వస్తాను' అని చెప్పి వాళ్లని పంపేసరికి తల ప్రాణం తోక్కి వచ్చింది యమునకి.

'ఛీ! పాడుబుద్ధులు కాకపోతే మగవాళ్లంతా సముద్రంలో స్నానాలు చేస్తుంటే చూస్తే సిగ్గు వేయదూ! పైగా ఆట ఆడిస్తారట: అనుకుంది యమున. మూడు కార్లూ వెళ్లిపోయిన తరువాత నాల్గవ కారులో మిగిలిన వాళ్లంతా రాతి రథాలు చూడ్డానికి బయలుదేరారు. ఎండ కొద్దిగా వుండటం వల్ల కారు దిగగానే షాల్ తలమీదుగా కప్పుకుంది యమున.

ఎటుచూసినా ప్రకృతి ఎంతో రమణీయంగా కన్పిస్తోంది. ఎత్తైన కొండలూ, పచ్చని చెట్లతో, రాతి రథాలు చూస్తుంటే అలనాటి శిల్పకళా వైభవం ఎంత గొప్పదో అనిపించింది యమునకి. మాటల్లో పెట్టలేనిదీ, దేనితోనూ నిర్వచించలేనిదీ ఓ ఆనందం అనిపించిం దామెకి. రాతి ఏనుగు దగ్గర నిల్చుని సున్నితంగా రాస్తుంటే క్లిక్‌మని శబ్దం వినిపించింది యమునకి.

ఉలిక్కిపడి ఫ్రెండ్ ఎవరో అని నవ్వుకుంటూ. ముందుకి తిరిగింది.

ఎవరో యువకుడు, మరో వైపు తిరిగి యాంగిల్ సరి చేసుకుంటున్నాడు.

యమున హృదయం జల్లుమంది. ఆ ముఖం ఎక్కడో ఎప్పుడో చూసినట్లనిపించింది. 'కొంపదీసి తన్నిగాని ఫోటో తీయలేదుకదా! వెధవ బెడద. మైమరచి ప్రకృతిలో లీనమవ్వడానికి లేదు. ప్రతి వారికి హాబీ లేకపోయినా ఫోటోలు తీయడం ఒక ఫాషనైపోయింది.' అను

ఊంటూ భుజాన కెమేరా సర్దుకుంటూ అటువైపు వెళ్ళిపోయింది.

షోర్ టెంపుల్ దగ్గర దిగి చూస్తూంటే రెండు కళ్ళూ చాలవని పించింది అందరికీ. యమున గబగబా ఎన్నో యాంగిల్స్ ఫోటోలు తీయకుండా వుండలేకపోయింది. అంతకు ముందే సముద్ర స్నానానికి వచ్చిన మిగతా వాళ్ళంతా వీళ్ళని చూసి చేతులూపారు.

వరగా వున్న ముచ్చటైన ఎద్దుల దగ్గర స్టయిల్‌గా నిల్చుని ఫోటోలు తీసుకున్నారు.

షోర్ టెంపుల్ లోపలికెళ్ళి సముద్ర ముఖంగావున్న చిన్న ద్వారం దగ్గర నిల్చుని చూస్తుంటే ఎంతో హాయి అని పించింది అందరికీ. మిగిలినవాళ్ళంతా వెళ్ళిపోయినా రెండు నిముషాలపాటు అక్కడే నిల్చుంది యమున. మళ్ళీ క్లిక్ మంది. ఉలిక్కిపడింది. క్రిందకి చూసింది. 'ఇందాకతనే సందేహంలేదు. ఎవరో రవుడీ అయివుండాలి. ఏం చేయనట్లు తిరిగి ఎంత దర్జాగా వెళ్ళిపోతున్నాడు, బ్రూట్!' అనుకుంది యమున కసిగా. మనస్సంతా చికాగ్గా అయిపోయింది.

తిరిగి ఎక్కడికెళ్ళినా ఉత్సాహంగా పాల్గొనలేకపోయింది.

ఇంటికి తిరిగి వచ్చేవరకూ ఆ నైరాశ్యం విడిచిపెట్టలేదు యమున్ని.

ఒకసారి అలవాటుపడిన మనసు కథ రాయడం మీదకి పదేపదే పోతోంది.

# చేయిదాటని...

హృదయంలో భావాలు పెల్లుబుకు తుంటే కాగితంమీద పెట్టలేకపోయేది.

ఏదో అజ్ఞాతశక్తి ఎందుకొచ్చిన శ్రమ, వృథా కాలయాపన! అని ఆసక్తిని అణచి వేస్తుంది.

ఈ రెండిటి సంఘర్షణ మధ్యా నలిగి పోయి ఏదో పోగొట్టుకున్నట్లు బాధ పడేది యమున.

ఆరోజు,

'పోస్ట్!' అన్న కేక వినడంతోనే తను అప్లయిచేసిన జాబ్‌కి యింటర్వ్యూకి పిలుపువచ్చి వుంటుందనుకుంటూ రయ్యిన వీధిలోకి గంతేసినంతపని చేసింది యమున. ఆముందు రోజే బి.య్యే. రిజల్ట్స్ వచ్చి నాయి. యమున ఫస్ట్‌న పాసయింది. అది తెలిసింది మొదలు ఎక్కడెక్కడి ఉద్యోగాలకో అప్లికేషన్ రాసి పడెయ్యడం మొదలెట్టింది. ఇంట్లో వాళ్ళెంత వారించినా వినలేదు. ఆఖరికి 'పెళ్ళీ, గిళ్ళీ చేసుకోవుటే నా కడుపున చెడ పుట్టావు కదటె!' అని తల్లి కంట తడి పెట్టినా చలించలేదు యమున. ఒక నిశ్చయానికి వచ్చిందంటే బ్రహ్మతరం కూడా కాదు యమున విషయంలో.

బరువైన రిజిస్ట్రేషన్ కవరొక్కటి యమున చేతిలో పెట్టి సంతకం చేయమన్నాడు పోస్ట్‌మాన్. యమునకేదో అను మానం వచ్చేసింది, చాలా బరువుగా వున్న ఆ కవరు చూడ్డంతోటే. గబగబా సంతకం చేసి గదిలోకెళ్ళి చింపి లోపల కాగితం బైటకి తీసింది యమున.

దానితోపాటే బైటకివచ్చి కిందపడిన మూడు ఫోటోలు ఫక్కున నవ్వాయి.

జడుసుకున్నట్లు కెవ్వున కేక వెయ్య బోయి తమాయించుకుని గుండెలమీద చెయ్యేసుకుంది యమున.

'అవి తను మహాబలిపురం వెళ్ళి నప్పుడు ఎవరో రవుడి అనుకున్నతను తీసినవే' ద్వారం దగ్గర తన్మయంగా, రాతి ఏనుగుదగ్గర సున్నితంగా నిమురుతూ, లైట్‌హౌస్ దగ్గర చిరాగ్గా ముఖం పెట్టుకుని నిల్చుంది యమున.

చక్కని యాంగిల్స్‌లో ముచ్చటగా వున్నాయవా ఫోటోలు.

చటుక్కున వంగి అవన్నీ తీసి కవర్లో పెట్టేసింది యమున.


'ఎంత ధైర్యం. తీసిందే చాలక ఇంటికి కూడా పంపించాడే. తన అడ్రస్ ఎలా తెలిసిందతనికి. అసలేమిటి అతని ఉద్దేశ్యం' అనుకుంటూ కాగితం విప్పింది.

మిస్ యమునగారికి,

'మై గాడ్. తన పేరు కూడా తెలుసే ఇతనికి...!' ఆశ్చర్యం చంద్రమండలపు అంచుల్ని తాకింది.

'క్షమించండి నేనెవరో ఈ పాటికి గుర్తువచ్చి వుంటాను. అయినా నన్ను అంత త్వరగా మర్చిపోయి వుంటారను కోను. మూడునెలల క్రితం మీ కథ మీనాక్షి విమర్శ రాసాను. జాబు రాయగలిగే మనోనిబ్బరం మీకు లేదని, ఆరోజు మొదటిసారిగా, నా జీవితంలో వసంతం తొంగి చూసినరోజు మిమ్మల్ని చూడగానే గ్రహించేసాను. అందుకే అంత...ధైర్యంగా ఘాటుగా విమర్శించే అంశం మీ కథలో లేకపోయినా విమర్శించాను. ఎందుకో చెప్పమంటారా! తెలుసుకోవాలని వుంటే ఈ సాయంత్రం సరిగ్గా 5. గ. లకి మీ సాన్నిధ్యంలో వాలుతాను. ఎక్కడికీ వెళ్ళిపోకుండా నాకోసం వెయిట్ చేయగలరు.

విధిలీలలు చాలా విచిత్రమైనవని పిస్తుంది నాకు. లేకపోతే నేను మా ఫేమిలీని తీసుకుని మహాబలిపురం రావడం, అక్కడ మీరు దేవతలా ప్రత్యక్షం



కానీ నేను, నా జన్మ తరించి మీ ప్రతిరూపాన్ని నా హృదయంలోనేకాక, నేను కాలోకూడా ప్రతిష్ఠించడం ... మీకు కోపం వచ్చేస్తుంది. ఇంతటితో ముగిస్తా.

గుడ్‌బై.
శ్రీకాంత్.

సారీ! ఫోటోలు చింపేయకండి కోపంలో. అవి నాకు అత్యంత ప్రీతిపాత్రమైనవి.

కాగితం మడిచి కవర్లో పెడుతూ హృదయంలో పొంగుతున్న ఆవేశాన్ని పైకి కనిపించనీయకుండా కుర్చీలో కూలబడింది యమున.

బుర్రనిండా వున్న ఆలోచనల్లా సాయంత్రం రాబోయే అతిథికి ఎలాంటి శిక్షవెయ్యాలా! అనేదే.

'భగవాన్! నా నిర్ణయం ఎలాంటిదయినా, దానివల్ల నా జీవితం నవ్వుల పాలు చేయకుండా కాపాడు...' అని మౌనంగా ప్రార్థించింది యమున.

సాయంత్రం అయింది. యమున హాల్లో సోఫాకి ఆనుకుని కూర్చుని కాలు మీద కాలు వేసుకుని దర్జాగా పేపర్ ముఖానికి అడ్డం పెట్టుకుని చదివేస్తుంది. తండ్రి చెల్లెళ్ళిద్దర్నీ తీసుకుని కారులో షికారెళ్ళాడు. తల్లి లోపల ఏదో పనిలో వుంది. ఇల్లంతా నిశ్శబ్దంగా వుంది.

యమున విసుగ్గా వాచీ చూసింది. ఐదయింది.

మరో ఐదు నిముషాలకి గుమ్మందగ్గర బూట్ల శబ్దమైంది. యమున పేపరడ్డు తీయలేదు.

'యస్! కమిన్...!' అంది హుందాగా.

శ్రీకాంత్ రెండుచేతులూ జేబుల్లో దూర్చుకుని సోఫావైపు చూసాడు గుమ్మం దగ్గర నిలబడి. తేనెరంగు కుచ్చుపువ్వుల చీర కుచ్చెళ్ళు నేలమీద జీరాడుతున్నాయి. పేపర్ని నిర్లక్ష్యంగా పట్టుకున్న నాజూకైన పచ్చని వేళ్ళు కొంచెం వణుకుతున్నాయి.

చిన్నగా నవ్వుకుంటూ వచ్చి యమునకెదురుగా సోఫాలో కూర్చున్నాడు శ్రీకాంత్.

'వచ్చినవాళ్ళని ఆహ్వానించడం తెలియని ఈ ఇంటివాళ్ళ సంస్కారం చాలా గొప్పదని భావించాల్సి వస్తోంది' వ్యంగ్యం కన్నా కోపమే ఎక్కువ ధ్వనించింది అతని గొంతులో.

'ఓహో! ముక్కూ, మొహం తెలియని పరాయి ఆడపిల్లల్ని ఫోటోలు తియ్యడం, సాహసపు లోటుపాట్లేవీ తెలియకపోయినా నోటికొచ్చినట్టు విమర్శించడం సంస్కారవంతుల లక్షణం కాబోలు...'

యమున లేచి పేపరు బల్లమీదకి విసిరేసి లేచి నిల్చుని శ్రీకాంత్‌వైపు చూసింది. అంతే, మెదడు చురుగ్గా వెనక్కి పరిగెత్తి పెళ్ళిచూపుల రోజుని కళ్ళముందుంచింది. ఆ రోజు కూడా శ్రీకాంత్, అదే సోఫాలో టకప్ వేసుకుని, హుందాగా చిరునవ్వు లాస్యం చేస్తున్న ముఖంతో అలానే కూర్చుని మెల్లగా కళ్ళెత్తి చూసిన తనకి కన్నులపండుగ చేసిన ఆనాటి వాస్తవం. కథల గొడవలో పడి దాన్నంతగా లక్ష్యపెట్టలేదు తను. అయితే అతనే ఇతనా! మరి ఇదంతా ఎందుకు చేసినట్టు...' యమునకి చటుక్కున సమాధానం స్ఫురించింది.

క్షణంలో ముఖం ఎర్రబడిపోయింది. నవ్వుతున్న శ్రీకాంత్ వైపు చూడకుండా లోపలికి పరిగెత్తి వచ్చేసింది.

తల్లి ఎదురుపడి 'ఎవరే అతను...?' అంది ఒకసారిచూసినా గుర్తులేక పోవడం వల్ల.

'ఏమో! నువ్వే అడుగు...' అంది యమున గదిలోకి వెళ్ళిపోతూ.

'ఎప్పుడెలా తిక్క తిరుగుతుందో తెలియదు పాడుపిల్ల...' తనని లక్ష్యపెట్టడం లేదని కోపంగా సణుక్కుంటూ వెళ్ళిపోయింది తల్లి. హాల్లోకి వచ్చేసరికి భర్త కారుదిగి లోపలికొస్తూ ఆ అబ్బా


వేంకటరమణ సాహిత్య పదావళి - 14.

ముగింపు తేది 16-5-70

రు.3800 గెలవండి! (సుప్రీం కోర్టు తీర్పుననుసరించి నిర్వహింపబడు సాహిత్య పోటీ) ఆల్ కరెక్టుకు రు 1500, ఒక తప్పుకు రు 600, ప్రత్యేక కూపనుకు రు 1100 లఘు ఉచితం రు 600

★ ఎన్ని కూపన్లు అయిననూ గీచి పంపవచ్చును ★

గమనిక: ఆధారముల సహాయంతో మీరు కాదనుకొనే పదం కొట్టివేయండి. రచయిత తన పుస్తకంలో వాడిన పదమే సరియైనది. కూపను ఒక్కంటికి ఒక రూపాయి మాత్రమే

| | 1 | రు 1 | 2 | రు 1 | 3 | రు 1 |
|---|---|---|---|---|---|---|
| 1 | సత్యమే | ధర్మమే | సత్యమే | ధర్మమే | సత్యమే | ధర్మమే |
| 2 | సిగ్గు | శీలం | సిగ్గు | శీలం | సిగ్గు | శీలం |
| 3 | గౌరవం | సుఖం | గౌరవం | సుఖం | గౌరవం | సుఖం |
| 4 | సంపాదన | మూట | సంపాదన | మూట | సంపాదన | మూట |
| 5 | మమకారం | ధ్యాస | మమకారం | ధ్యాస | మమకారం | ధ్యాస |
| 6 | ఆశ | కోరిక | ఆశ | కోరిక | ఆశ | కోరిక |
| 7 | భర్త | వ్యక్తి | భర్త | వ్యక్తి | భర్త | వ్యక్తి |
| 8 | సమాజం | సంఘం | సమాజం | సంఘం | సమాజం | సంఘం |

ప్రత్యేక కూపను ఆల్ కరెక్టుకు రు 1100

| | | |
|---|---|---|
| సత్యమే | ధర్మమే | 1 |
| సిగ్గు | శీలం | 2 |
| గౌరవం | సుఖం | 3 |
| సంపాదన | మూట | 4 |
| మమకారం | ధ్యాస | 5 |

లఘు ఉచితం రు. 600

ప్రతి మూడు కూపనులతో పాల్గొనిన వారికి ప్ర॥ కూపను ఉచితం VRSP-14

మీ నిబంధనలకు బద్ధుడనై పోటీలో పాల్గొనుచున్నాను.

పేరు ................................ అడ్రసు ................................

ఆధారములు : (1) సత్యమే/ధర్మమే జగమును పాలించును. (2) స్త్రీకి సిగ్గు/శీలం పెట్టని ఆభరణం. (3) దారి తప్పిన ఆడదానికి గౌరవం/సుఖం లేదు. (4) ఆరోగ్యం కన్నా సంపాదన/మూట ముఖ్యమైనదికాదు. (5) పుట్టింటిమీది మమకారం/ధ్యాస ఒక వ్యాధి వంటిది. (6) జీవించాలనే ఆశ/కోరిక లేని వ్యక్తి చావటంలో విశేషం లేదు. (7) స్త్రీకి దేశం, ప్రపంచం కాదు. భర్త/వ్యక్తి ముఖ్యం. (8) ఈనాటి సమాజం/సంఘంలో కూడా స్త్రీ అన్ని విధాల అన్ని రకాలైన అన్యాయాలనూ భరించే భూదేవి.

అడ్రసు :- మేనేజరు,
వేంకటరమణ సాహిత్య పదావళి,
వరంగల్-2 (A.P

నిబంధనలు:(1) ప్రవేశ రుసుము, M.O. ద్వారాగాని, క్రాస్ చేయని I.P.O.ద్వారాగాని, నగదు రూపముగాగాని పంపించవలెను. కూపనుతో M.O.రశీదు జతపర్చవలెను. (2) ఫలితం పత్రికకు 15 పై.ల పోస్టేజి పంపించవలెను. (3) ఒకరు ఎన్నికూపనులైనను పంపించవచ్చును. ఆల్ కరెక్టునుండి ఒక తప్పు వరకు గల ప్రతి కూపనుకు బహుమతి లభించును. మీ కూపన ముగింపు తేదీన కూడా ఎక్స్‌ప్రెస్ పోస్టు ద్వారా పంపవచ్చును. రు. 25 లు ప్రవేశ రుసుముతో పాల్గొనువారు 5 ఎంట్రీలు, రు. 100 లు రుసుముతో పాల్గొనినవారు 30 ఎంట్రీలు అదనంగా పంపవచ్చును.

పదావళి నెం. 13 కి సొల్యూషన్:- పెద్ద, పెళ్ళి, త్యాగానికి, స్వార్థం, పాపం, నటన, ప్రేమ, నిద్ర.

నుచూసి సంతోషంగా మాట్లాడుతుండటం చూసి ఎవరో తెలిసినవారై వుంటారనుకుని కాఫీ పెట్టించే ప్రయత్నంలో పడింది.

నాలుగు నిముషాలు గడిచిన తరువాత తల్లి ఆనందంతో చేటంతముఖం చేసుకుని తనదగ్గరికి రావడంచూసి దిండులో

## చేయందాలని...

తలదాచుకుంది యమున.

గుండెలెందుకో త్వరత్వరగా కొట్టుకుంటున్నాయి.

తల్లి ఏమిటో అంటోంది. అవేవీ చెవి కెక్కడంలేదు. మరోసారి అతని ఎదురుపడాలంటేనే చెప్పలేనంత బిడియంగానూ, విచిత్రమైన భయంతో కూడినా ఆనందంగానూ వుంది యమునకి. ఆలోచించగా శ్రీకాంత్ అంతరంగం ఏమిటో కళ్ళముందు పరిచినట్టు అర్థం అయిపోయింది.

మరో నెల గిర్రున తిరిగింది. యమునకి, శ్రీకాంత్‌తో రంగరంగ వైభవంగా వివాహం జరిగిపోయింది. నాలుగు రోజులు అత్తవారింట్లో [illegible] తాపాయి, మరదళ్ళ హాస్యపు మాటలతో, అత్తమామల మర్యాదలతో నాలుగు నిముషాల్లా దొర్లిపోయాయి శ్రీకాంత్‌కి. మంచి రోజు చూసి యమునని అత్తవారింటికి పంపించారు. పున్నపూళ్ళోనే కనుక రాకపోకలకి ఎలాంటి ఇబ్బంది కలగలేదు.

ఇలా వుండగా హఠాత్తుగా నూతనదంపతుల మధ్య బాంబ్ ప్రేలింది. ఆ విసురుకి శ్రీకాంత్ విదేశంలోనూ, యమున స్వదేశంలోనూ వుండిపోవల్సి వచ్చింది.

శ్రీకాంత్‌కి కెమికల్ ఇంజనీరింగ్ రిసెర్చికోసం విదేశ స్కాలర్‌షిప్ వచ్చింది.

యమునకి సంతోషమండలం నుంచి పాతాళంలోకి తోసివేసినట్టుంది. దిగాలు పడిపోయింది. శ్రీకాంత్‌కి మొదట యమునని విడిచివెళ్ళడం కష్టమనిపించినా, వరించి వచ్చిన అదృష్టాన్ని కాలదన్నుకోవడం మూర్ఖత్వమనిపించి వెళ్ళడానికి నిశ్చయించుకున్నాడు.

శ్రీకాంత్ వెళ్ళే రోజువరకూ అంత చనువు లేకపోవడంవల్ల అడగలేక పోయినా దాచుకోలేక అడిగేసింది యమున.

'ఇప్పటిది కేన్సిల్ చేసుకుంటే నేం!' అని. సూట్‌కేస్ సర్దుకుంటున్న శ్రీకాంత్ లేచివచ్చి బల్లమీద చేయివేసి నిల్చున్న భార్య చేతిమీద తన చేయివేసి నొక్కుతూ ముఖంలోకి చూశాడు.

'మరి, ఈ బుద్ధి, ఆనాడు మన పెళ్ళి కాకపూర్వం నేను, నిన్ను చూడ్డానికి వచ్చినప్పుడు ఎక్కడికి పెత్తనానికి వెళ్ళిందో! సాహిత్యమే నా సర్వస్వం మొగుడూ, భోగుడూ అఖర్లేదులే!' అన్నాడు. అతని కళ్ళలో కొంటెతనం తొంగిచూస్తోంది. పెదాలు నవ్వుని దాచుకోలేక పోయాయి.

యమున కళ్ళు క్షణంలో చెమ్మగిల్లి రెండు కన్నీటి బిందువులు బుగ్గలమీదుగా

## అన్నంలో నే రకాలు

మనం సాధారణంగా అన్నం అంటే అన్నమే వండుతాం. కాని విందు భోజనాలకి పిలిచినప్పుడు, నాలుగైదు రకాల వంటకాలు వండినప్పుడు సాధారణంగా వండిన అన్నం దండుగ అవడం ప్రతి గృహిణికీ తెలిసిన సంగతే. అందుకే అన్నం కూడా కొత్తరకాలుగా వండితే విసుగు అనిపించదు.

కడిగి వార్చిన బియ్యం కొంచెం నూనెవేసి దోరగా వేగనివ్వాలి. బియ్యానికి సరిపడిన ఉప్పువేసి వేగనివ్వాలి. బియ్యం వేగగానే అత్తెసరుకి తగినన్ని నీళ్ళుపోసి ఉడకనివ్వాలి. చిన్న మంటమీద నీరంతా ఇగిరేదాకా ఉడకనివ్వాలి. జీలకర్ర వేస్తే, దాన్ని బియ్యంతోపాటే వేయించాలి. ఈ అన్నం కమ్మగా బాగుంటుంది.

ఇలాగే వేయించిన అన్నంలో — మిరియాలు, చిన్నముక్క దాల్చిన చెక్క, వేయించిన ఉల్లిపాయముక్కలు వేస్తే ఇంకో రుచి వస్తుంది. ఇలా బియ్యం వేయించి వండేటప్పుడు నీళ్ళు మరీ ఎక్కువ, మరీ తక్కువ కాకుండా చూడాలి. సాధారణంగా బియ్యంమీద ఓ అంగుళం వుంటే, అత్తెసరుకి చాలు.

పార్సీలు ఇలా వేయించిన అన్నం ఇంకో రకంగా చేస్తారు. బియ్యం కడిగి వార్చి అట్టే పెట్టుకోవాలి. ఉల్లిపాయ సన్నంగా తరిగి వేయించి అట్టే పెట్టుకోవాలి. ధనియాలు, లవంగాలు, మిరియపు గింజలు చిన్న దాల్చిన చెక్క నూరి అట్టే పెట్టుకోవాలి. ఈ పొడితోపాటు ఉల్లిపాయ ముక్కలుకూడా కలుపుకొని, వాటిలో బియ్యానికి తగినన్ని నీళ్ళుపోయాలి. నీరు బాగా మరుగుతూంటే తగినంత ఉప్పు వేసి, కడిగి అట్టే పెట్టుకున్న బియ్యం వేయాలి. బాగా అన్నం ఉడుకు పట్టగానే సెగ తగ్గించి నీరంతా ఇంకేలా నెమ్మదిగా ఉడకనివ్వాలి. ఈ అన్నానికి తగిన ఆధరువుకూడా ఒకటి ప్రత్యేకంగా చేస్తారు. బంగాళాదుంప తొక్కలు తీసి ఉడికించాలి. వాటిని బాగా కలిపి తగినంత ఉప్పు వేసుకోవాలి. అల్లం, ఉల్లిపాయ, పచ్చిమిరపకాయలు, కొత్తిమీర తరిగి ఉంచుకోవాలి. కొంచెం నూనెవేసి బాగా కాగాక, ఆవాలు, మెంతిగింజలు ఇంగువ వేసి ఆవాలు పేలాక, అల్లం మొదలైనవి వేసి కలియపెట్టాలి. ఉల్లిపాయలు దోరగా వేగాక బంగాళాదుంప ముద్దవేసి కలియపెట్టాలి. పులుపు కావలిస్తే చింతపండుపులుసు గాని, నిమ్మకాయగాని పోగరిపెడు పెరుగుగాని వేసి కలియపెట్టుకోవచ్చు. వోపిక ఉంటే బంగాళదుంప ముద్ద చిన్న చిన్న ఉండలు చేసి దోరగా వేయించి చిక్కని పెరుగులో వేసుకున్నా ఈ అన్నానికి ఆధరువుగా బాగుంటుంది. —కె. ఆర్.]

జారి శ్రీకాంత్ చేతిమీద పడ్డాయి. ఉబికి వస్తున్న దుఃఖాన్ని పంటితో బిగపెట్టి తల దించేసుకుంది యమున.

'యమూ! ఛా! ఏడుస్తున్నావా! నేనేదో సర్దాకంటే...!' శ్రీకాంత్ లాలనగా యమున చుబుకం ఎత్తి కొన గోటితో కన్నీటిని చిమ్మి వేశాడు. చేయిపట్టుకు తీసుకొచ్చి కుర్చీలో కూర్చోబెట్టి.

'సాహిత్య సేవచేయడం తప్పని నేనను. పైగా కథలు రాసేవారిని అదృష్టవంతులుగా భావిస్తాను. వాస్తవంలో ఎన్ని కష్టాలు పడుతున్నా, ఊహాలోకంలో విహరిస్తూ అవన్నీ కొంతసేపయినా మర్చిపోగలిగే ఈ వరం ఎంతమందికి లభిస్తోంది. అయితే ఇదే ధ్యాసలో పడి జీవన పథంలో జరిగే మార్పుల్ని త్రోసి పాజనటం నాకెందుకో నచ్చదు. ఈ విషయంలోనే కాదు, ప్రతి విషయంలోనూ అంతే. జీవితాన్ని వివిధ కోణాల నుంచి పరిశీలిస్తాను. అందులో వున్న పరమార్థాన్ని అర్థం చేసుకోవడానికి ప్రయత్నిస్తాను. కష్టసుఖాల్ని సమంగా అనుభవించాలనిపిస్తుంది.' అన్నాడు శ్రీకాంత్. 'బోరు కొడుతోంది కదూ! నా వేదాంతం; నీలా రచయితని కాను మరి...' అన్నాడు తిరిగి.


'లేదు...మీ వల్ల జీవిత సత్యాలు తెలుసుకోగలిగాను. అదే నాకు సంతోషంగా వుంది' అంది యమున మెరిసే కన్నులతో మనోహరంగా నవ్వుతూ.

'అందుకే. నేనొచ్చే వరకూ చక్కగా కథలు రాసి గొప్ప రచయిత్రివి కావాలి. అలాగని ఏకంగా ఊహాలోకంలోనే ఉండి పోయేవ్? నాలుగు రోజులకో ఉత్తరం రాయాలి సుమా! లేకపోతే నీ డ్యూటీ నేను తీసుకోవల్సి వస్తుంది, కోప గృహంలోకి వెళ్ళడం.' అంటూ నవ్వాడు శ్రీకాంత్.

'భగవాన్. నా కళ్ళు తెరిపించి చేయినాటి పోవలసిన జీవిత మధురిమలని తిరిగి నాకు లభ్యమయ్యేటట్లు చేశావ్. చేతులెత్తి నమస్కరించడం తప్ప నేను నీకేమియ్యగలను!' యమున కనిపించని దైవానికి కృతజ్ఞతలర్పించింది. ●

రంగుల రాట్నం

జమ్మి కోనేటిరావు




# కురింజి

ఇదొక మొక్క. కురింజి అనేపేరు తమిళనాడులో ఎక్కువ ప్రచారంలో ఉంది. అక్కడే కాక మన ఆంధ్రదేశం, ఇతర దక్షిణ ఇండియా అంతా కొండప్రదేశాల్లో ఇది కనబడుతుంది. తిరుపతి, జయపురం, ఊటీ, కొడైకెనాలు, పళని వంటి ప్రాంతాల్లో దీనిని చూస్తాము.

పూతపూసే కాలం దీనికి ఒక ప్రత్యేకత. సాధారణంగా అన్ని చెట్లు ప్రతిసంవత్సరం పూత పూసినట్లుగానే కొన్ని జాతులు దీనిలో కూడా. కాని మరికొన్ని, కొన్ని సంవత్సరాలకి కాని పూత పూయవు. ఆ సమయంలో అవి అసాధారణ ఆకర్షణీయం కల పుష్పసంపదను కలిగి ఉంటాయి. చెట్లు గుంపులు, గుంపులుగా విశాలమైన ప్రాంతాలను ఆక్రమించ ఉండటంవల్ల పూలసోయగాన్ని చూడవలసిందేనంటారు. సుమారు 150 సంవత్సరాల క్రితం ఊటీలో ఆ దృశ్యం చూసిన ఒక బ్రిటిషు గవర్నరు ఆనందాన్ని పట్టలేక పోయారట. పైగా ఇంగ్లండులో తన భార్యకు ఉత్తరం రాస్తూ ఈ దృశ్యాన్ని నువ్వు చూడలేక పోయినందుకు నా జీవితమంతా బాధ పడుతూనే ఉంటాను అని రాశాట్ట. కాని ఇటువంటి దృశ్యం చూడాలంటే కనీసం 12 సంవత్సరాలైనా ఆగాలి. పుష్కరానికి ఒకసారి అన్నట్టు, తిరిగి 12 సంవత్సరాలు పోతేగాని పూతపూసి ఆ మనోహర దృశ్యం మనకి కనబడదు. [6 సంవత్సరాలేనని గేంబుల్ అనే అతడు రాశాడు] అంతే కాక పూతపూసిన చెట్లు, విత్తనాలు ఏర్పడగానే, తమ పని పూర్తి అయినట్టుగా నశించి పోతాయి. జీవితకాలంలో ఒకేసారి జీవన సాఫల్యం పొంది, తృప్తి చెందుతాయి. ఆ పూత కాలంలో సీతాకోకచిలుకలకి, తుమ్మెదలకి విపరీతమైన పని. పరపరాగ సంపర్కానికి అవి ఎంతో తోడ్పడతాయి.

శాస్త్రీయంగా కురింజి జాతిని స్ట్రొబిలేంతెస్ కుంతియోనస్ అంటారు. దీని పుష్పాలు చక్కని నీలివర్ణం కలిగి, గంట ఆకారంలో గుత్తులు గుత్తులుగా చూడ అతి ముచ్చటగా ఉంటాయి. తిరిగి ఆ దృశ్యం అక్కడ చూడాలంటే, పుష్కరకాలం ఆగాలని, కుతూహలం కలవారు ఆ దృశ్యవీక్షణకు పుష్పసేకరణకు ఆత్రం చూపిస్తారు.

స్ట్రొ. కన్నిడేటస్, స్ట్రొ. సర్కులేరిస్, స్ట్రొ. జయపొరెన్సిస్ ఆంధ్రప్రాంతం కొండల్లో ఉన్నాయి. ఇవేకాక సుమారు వందకు మించిన జాతులు దక్షిణ ఇండియాలో ఉన్నాయని అంచనా. ఏటన్నిటి పుష్పాలు నీలంగా ఉండవు. తెల్లగా ఉండేవి లేత నీలి వర్ణం కలవి ఇంకా కొంచెం 'పింక్' వర్ణం కలవి ఉన్నాయి. అంతేకాక టన్నిటి పూతకాలం వేరు విధాలుగా ఉంటుంది. 15 సంవత్సరాల కొకసారి పూసేవి ఉన్నాయి. ప్రతి ఏడూ పూసేవి ఉన్నాయి. 14, 13, 12, 11, 10 అలా వేరువేరు కాలాల్లో పూసేవి ఉన్నాయి. బహుశా కొన్నిటి పూతకాలం ఆ పరిస్థితుల్ని బట్టి మారుతుందేమో కూడా. స్ట్రొ. రుగోసస్ నిత్యం పుష్పాలని కలిగే ఉంటుందని అనిపిస్తుంది.

వివిధ జాతుల స్ట్రొబిలేంతస్ మొక్కల్ని వైద్యంలో ఉపయోగిస్తారు. పుండ్లకు, గాయాలకు పై పూతగా ఉపయోగిస్తారు. చక్కని పరిమళం కలిగి ఉండడంవల్ల, స్ట్రొ. ఏస్పర్, స్ట్రొ. లూప్యులినస్ పరిమళ ద్రవ్యాల్లోను, సబ్బుల్లోను వాడవచ్చు.